TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 194 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, జూన్ 15, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఇటలీలో బిజీగా.. ప్రధాని మోడీ

- పలు దేశాధినేతలతో వరుస భేటీలు



**న్యూఢిల్లీ,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారి విదేశీ పర్యట నకు వెళ్లిన ప్రధాని నరేంద్రమోదీ వరుస సమావేశాలతో బీజీగా ఉన్నారు. ఇటలీ వేదికగా జరుగు తోన్న జీ7 దేశాల సదస్సులో భారత్ ఆహ్వానిత దేశంగా పాల్గొంది. ఈసందర్భంగా జీ7 దేశాల అధినేతలతో ఆయన వరుస ద్వై పాక్షిక సమావేశాల్లో పాల్గొంటున్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్‌తో సంభాషించారు. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, మోదీ మధ్య కూడా భేటీ జరిగింది. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం విషయంలో పశ్చిమదేశాల ఒత్తిడిని అధిగమించి, భారత్ స్వతంత్ర వైఖరిని ప్రదర్శించింది. చర్చలు, దౌత్యమార్గాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచిస్తూనే.. రష్యా వ్యతిరేకంగా ఐరాసలో జరిగిన ఓటింగ్‌కు పలుమార్లు దూరంగా ఉంది. ఇదిలాఉంటే.. ప్రస్తుత సమావేశంలో పుతిన్ సేనలతో జరుగుతోన్న ఘర్షణకు సంబంధించి పలు అంశాలను మోదీకి జెలెన్ స్కీ వివరించినట్లు సమాచారం. ఇక ఈ జీ7 సదస్సులో ఈ యుద్ధం గురించే చర్చ జరిగింది. ఫ్రీజ్ చేసిన రష్యన్ ఆస్తుల్ని ఉపయోగించి ఉక్రెయిన్‌కు 50 బిలియన్ల డాలర్లు రుణం ఇచ్చేందుకు అమెరికా ప్రతిపాదన చేసింది. దీనికి సభ్యదేశాలు తమ అంగీకారం తెలిపాయి. రక్షణ, అంతరిక్ష, విద్య, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా మోదీ, మేక్రాన్ చర్చలు జరిపారు. దాంతోపాటు పలు

## ఎంసెట్ & నీట్ ఫలితాల్లో..

AP EAMCET

NEET 2024 RESULT

## శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నందికొట్కూరు, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

తాజాగా వెలువడిన నీట్ మరియు ఎంసెట్ ఫలితాలలో నందికొట్కూరు పట్టణంలోని శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు.

**నీట్ విభాగం నందు..**

1. శివరాగిణి -13,657 ర్యాంక్
2. జ.పూజిత -17,635 ర్యాంక్,
3. గీత -20,141 వ ర్యాంక్
4. జీవన్ - 20,546 వ ర్యాంక్,
5 .p. అఖిల - 21,543 వ ర్యాంక్‌ను సాధించారు.

**ఎంసెట్ విభాగం నందు..**

1. ఎస్. ఇర్ఫాన్ -20,000 ర్యాంక్
2. డి. సానియా -21,000, ర్యాంక్
3. కే. తారక లక్ష్మి - 24,000 ర్యాంక్
4. అక్షయ - 30,000 ర్యాంక్
5. భావన - 38,000, ర్యాంకులు సాధించారు.

కళాశాల యాజమాన్యం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్, కరస్పాండెంట్ ఏ. గాంధీ, డైరెక్టర్లు కే. పరమేష్, ఎస్. వినోద్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.












## ఆంధ్రాలో మంత్రులకు శాఖల కేటాయింపు

- డిప్యూటీ సీఎంగా కళ్యాణ్
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు
- నారాలో కేశ్‌కు ఐటి,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్
- అచ్చన్నాయుడుకు వ్యవసాయ శాఖ
- పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక శాఖ
- వంగలపూడి అనితకు హోంమంత్రిత్వ శాఖ
- నాదెండ్ల మనోహర్‌కు పౌరసరఫరాల శాఖ
- సత్యకుమార్‌కు వైద్యారోగ్య శాఖలు కేటాయింపు

**అమరావతి,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా కొలువైన మంత్రివర్గంలో చేరిన మంత్రులకు శాఖల కేటాయింపు జరిగింది. దీంతో ఎవరికి ఏయే శాఖలు అనేదానిపై ఇంతవరకూ నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. శుక్రవారం మధ్యాహ్నం మంత్రులకు శాఖలు కేటాయిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందులో జనసేన అధినేత పవన్ కల్యాణ్, యంగ్ లీడర్ నారా లోకేష్‌లకు కీలక శాఖలు ఇవ్వడం జరిగింది. అంతేకాదు.. యంగ్ మినిస్టర్లకు కీలక బాధ్యతలే చంద్రబాబు అప్పగించారు. ఇక హోం మంత్రి ఎవరవుతారనే దానిపై చంద్రబాబు పెద్ద ట్విస్టే ఇచ్చారు. ఎవరూ ఊహించని రీతిలో మహిళ, అందులోనూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనితకు కేటాయించడం విశేషమని చెప్పుకోవచ్చు. అనుకున్నట్లుగానే పవన్ కళ్యాణ్‌కు డిప్యూటి సిఎంతో పాటు గ్రామీణాభివృద్దిని కేటాయించారు. జనసేనలో మరో నేత నాదెళ్ల మనోహర్‌కు పౌరసరఫరాల శాఖ కేటాయించారు. వైకాపా ప్రభుత్వంలోనూ మహిళకే హోంశాఖ కేటాయించారు. దీనినే చంద్రబాబు కూడా కొనసాగించారు. మంత్రుల శాఖలు ఇలా ఉన్నాయి.

నారా చంద్రబాబు : ముఖ్యమంత్రి, లా అండ్ ఆర్డర్

పవన్ కల్యాణ్ : డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు

నారా లోకేష్ : మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖలు

అచ్చెన్నాయుడు : వ్యవసాయశాఖ

నాదెండ్ల మనోహర్ : ఆహారం, పౌరసరఫరాల శాఖ

వంగలపూడి అనిత : హోం మంత్రిత్వ శాఖ

పొంగూరు నారాయణ : పురపాలకశాఖ, పట్టణాభివృద్ధి

సత్యకుమార్ యాదవ్ : ఆరోగ్యశాఖ

నిమ్మల రామానాయుడు : నీటిపారుదల శాఖ

మహ్మద్ ఫరూఖ్ : న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమం

ఆనం రామనారాయణరెడ్డి : దేవాదాయ శాఖ

పయ్యావుల కేశవ్ : ఆర్థిక శాఖ

అనగాని సత్యప్రసాద్ : రెవెన్యూ శాఖ

కొలుసు పార్థసారథి: హౌసింగ్,

డోలా బాలవీరాంజనేయస్వామి: సాంఘిక సంక్షేమ శాఖ

గొట్టిపాటి రవికుమార్ : విద్యుత్ శాఖ

కందుల దుర్గేష్ : పర్యాటకం, సాంస్కృతిక శాఖలు

గుమ్మడి సంధ్యారాణి : స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖలు

బీసీ జనార్థన్ : రహదారులు, భవనాల శాఖలు

టీజీ భరత్: పరిశ్రమల శాఖ

ఎస్.సవిత : బీసీ సంక్షేమం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖలు

వాసంశెట్టి సుభాష్ : కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్

కొండపల్లి శ్రీనివాస్ : చిన్నతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపర్‌మెంట్ శాఖలు

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి: రవాణా, యువజన, క్రీడా శాఖలు













## ఆరుద్రకు చంద్రబాబు అండ

- పదివేల పెన్షన్‌తో పాటు..వైద్యఖర్చులకు 5లక్షల సాయం

**అమరావతి,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**



కాకినాడ గ్రామీణ మండలం రాయుడుపాలెంనకు చెందిన వైకాపా బాధితురాలు ఆరుద్ర.. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. దివ్యాంగురాలైన ఆమె కుమార్తెకు రూ.10వేల పింఛను మంజూరు చేస్తామని, వైద్య ఖర్చుల కోసం రూ.5 లక్షలు సాయం చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఆమె ఆస్తి వివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సాయం చేస్తుందని హామీ ఇచ్చారు. ఆరుద్ర కుమార్తె సాయిలక్ష్మిచంద్ర కొంతకాలంగా వెన్నెముక సమస్యతో బాధపడుతోంది. కుమార్తె వైద్యం కోసం ఇంటిని అమ్మేందుకు యత్నించిన ఆరుద్రను.. గత ప్రభుత్వ హయాంలో వైకాపా నేతలు అడ్డుకున్నారు. ఈ విషయంపై అనేకసార్లు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చినా.. జగన్‌ను కలవకుండా అప్పట్లో పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. న్యాయం జరగడంలేదనే బాధతో అప్పట్లో సీఎం క్యాంపు ఆఫీసు వద్దే ఆరుద్ర ఆత్మహత్యాయత్నం కూడా చేశారు. చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా.. కూటమి అధికారంలోకి వచ్చాక ఆదుకుంటామని ఆమెకు హామీ ఇచ్చారు.

## పోలవరం నిర్మాణంపై చంద్రబాబు దృష్టి

- ప్రతి సోమావారం పోలవరం సందర్శన
- అధికారులతో సమీక్షలో స్పష్టీకరణ



2

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# జమిలి ఎన్నికలపై కేంద్రం దృష్టి

**త్వరలోనే కేబినేట్ ముందుకు కోవింద్ నివేదిక**

**న్యూఢిల్లీ,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

ఒకే దేశం.. ఒకే ఎన్నికలు సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ ఇచ్చిన నివేదిక త్వరలోనే కేంద్ర క్యాబినెట్ ముందుకు రానుంది. ఇందుకోసం కేంద్ర న్యాయశాఖ సంసిద్ధమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 100 రోజుల అజెండాలో భాగంగా దీన్ని సాధ్యమైనంత తొందరగా క్యాబినెట్ ముందు ఉంచనున్నట్లు తెలిపాయి. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి వంద రోజుల్లో చేపట్టే కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రధాని మోదీ అన్ని శాఖలకు సూచించిన విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగానే న్యాయశాఖలోని శాసన విభాగం సిద్ధమవుతోంది. జమిలి ఎన్నికలపై అధ్యయనం చేసిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ.. ఈ ఏడాది మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నివేదిక అందించింది. లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని అందులో సిఫార్సు చేసింది. వీటితోపాటు మూడు స్థాయిల ఎన్నికలకు ఉమ్మడి ఓటర్ల జాబితా, ఓటరు కార్డులను రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించింది. మరోవైపు ఇదే అంశంపై అటు న్యాయశాఖ కూడా త్వరలోనే తన నివేదికను అందజేయనున్నట్లు సమాచారం. లోక్‌సభ, అసెంబ్లీలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని సూచించనున్నట్లు తెలుస్తోంది. వీటిని 2029 నుంచి అమలుచేయాలని, ఒకవేళ హంగ్ ప్రభుత్వం లేదా అవిశ్వాసం వంటి సందర్భాలు ఎదురైనప్పుడు ఏకీకృత ప్రభుత్వం కోసం నిబంధనను సిఫార్సు చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.

# కాశ్మీర్ పాఠశాలల్లో జాతీయగీతం తప్పనిసరి

**ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ**

**శ్రీనగర్,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు ప్రార్థనా సమయంలో జాతీయ గీతాన్ని పాడుతారు. అయితే, జమ్మూకశ్మీర్ లోని పాఠశాలల్లో జాతీయ గీతాన్ని కచ్చితంగా ఆలపించాలనే నియమం లేదు. దీనిపై పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కేంద్రపాలిత ప్రాంతంలోని అన్ని పాఠశాలల్లో ఉదయం ప్రార్థనా సమయంలో ఈ గీతాన్ని తప్పనిసరి చేయాలని జమ్మూ కశ్మీర్ పాఠశాల విద్యా శాఖ ఆదేశించింది. ఉదయం నిర్వహించే అసెంబ్లీ విద్యార్థుల మధ్య ఐక్యత, క్రమశిక్షణను పెంపొందిస్తుందని స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. ఈ సమయంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం కోసం వక్తలను ఆహ్వానించాలని సూచించారు. విద్యార్థులకు సమాజంలోని పరిస్థితులు, భిన్నమైన సంస్కృతులు, చారిత్రక విషయాలు, పర్యావరణంపై అవగాహన వంటి 16 అంశాలను పాఠశాలల్లో తప్పనిసరిగా పాటించాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు.

# ధరణి పోర్టల్‌ను సంస్కరించే పని

- **గత బిఆర్ఎస్ తీరుతో ఎందరికో నష్టం**
- **బాధితులందరికీ న్యాయం చేస్తాం**
- **ధరణి కమిటీ సభ్యులతో మంత్రి పొంగులేటి సమీక్ష**

**హైదరాబాద్,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

గత భారాస ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూసమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికే ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి, భూ వ్యవహారాలకు సంబంధించిన చట్టాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఆ దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టామని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో ధరణి కమిటీ సభ్యులతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం హడావుడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ఈ పోర్టల్‌ను తీసుకొచ్చింది. దీంతో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. వాటిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నాం. ఈ పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేసేందుకు ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాం. ఈ కమిటీ ఇచ్చిన సిఫారసులపై సమావేశంలో చర్చించాం. కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి ఇచ్చే ముందే అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తాం'అని తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూసంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతోపాటు 18 రాష్ట్రాల్లోని ఆర్‌వోఆర్ యాక్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించిందని మంత్రి తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రైబ్యునల్‌లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించినట్లు చెప్పారు. ధరణి పోర్టల్‌ను బలోపేతం చేయడంతోపాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా, అందరికీ సులువుగా అర్థమయ్యే విధంగా మార్పులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్-బిలో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

**నేటితో ముగియనున్న గడువు**

**కెసిఆర్ వివరణపై సర్వత్రా ఉత్కంఠ**

**హైదరాబాద్,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో విద్యుత్ కొనుగోలు,కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్లపై ఎల్ నరసింహారెడ్డి కమిషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ సీఎం కేసీఆర్ ను వివరణ కోరింది. దీంతో ఆయన నిర్ణయంపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే కేసీఆర్‌కు కమిషన్ నోటీస్ జారీ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున జులై 30వ తేదీ వరకు వివరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే కమిషన్ మాత్రం జూన్ 15వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఈ గడువు శనివారంతో ముగియనుండంతో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు న్యాయ నిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు కేసీఆర్ తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. గడువులోగా ఆయన నుంచి సమాధానం రాకపోతే కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న విషయంపై ఆశక్తి రేపుతోంది. గడువును పొడిగిస్తుందా? లేక సమన్లు జారీ చేస్తుందా? అన్నది తెలియాలంటే మరో 24 గంటలు ఆగాల్సిందే. కాగా మూడు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ఎ÷-లాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల పక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. సోమవారం మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు. మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్‌కే జోషి, అరవింద్ కుమార్‌లతో మంగళ వారం సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్ అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్‌ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం పక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఇక భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్య లేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖులు నుంచి కూడా సమాచారం తీసుకుంటున్నా మని అన్నారు.



# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- **కంటెయినర్‌ను ఢీకొన్న లారీ..ఆరుగురు దుర్మరణం**
- **క్షతగాత్రులకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ**
- **మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పన సాయం ప్రకటన**



**విజయవాడ,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ, కంటైనర్ ఢీకొన్నాయి. లారీ కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవరం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు చనిపోగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతిచెందారు. మృతులను కాకినాడ జిల్లా గొర్రిపూడి గ్రామానికి చెందిన గండి ధర్మవర ప్రసాద్ (27), అమలాపురానికి చెందిన పేసింగు కనకరాజు (34), కాట్రేనికోనకు చెందిన చింతా లోవరాజు (32), మాగపు సోమరాజు (30), ఎస్ యానాంకు చెందిన రేవు నాగభూషణం (26), తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవర్ అయ్యప్పన్ (42)గా గుర్తించారు. ప్రమాద సమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళు న్న లారీలో డ్రైవర్‌తో పాటు 10 మంది ప్రయాణికులున్నారు. కంటైనర్‌లో డ్రైవర్‌తో పాటు ఓ ప్రయాణికుడు ఉన్నారు. కర్రల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమాచారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నాడో లేదంటే మరో కారణమో కానీ జాతీయ రహదారిపై కంటైనర్‌ను ఢీకొట్టాడు. కృత్తివెన్ను మండలం సీతనపల్లి దగ్గర ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. మృతులంతా తాళ్లరేవు వాసులుగా గుర్తించడం జరిగింది. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో కృత్తివెన్ను రోడ్డు ప్రమాద క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ముందస్తుగా రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. శుక్రవారం తెల్లవారుజామున కంటైనర్, మినీ వ్యాన్ ఢీకొని ఆరుగురు మృతి చెందగా.. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావులతో కలిసి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మృతులు ఒకొక్కరికి రూ.5లక్షలు చొప్పున మొత్తం రూ.30 లక్షలు ఎక్స్ గ్రేషియా అందిస్తామని కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని ఈ రోజు సాయంత్రం లోపు అందజేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# పోలవరం నిర్మాణంపై చంద్రబాబు దృష్టి

- **ప్రతి సోమావారం పోలవరం సందర్శన**
- **అధికారులతో సమీక్షలో స్పష్టీకరణ**

**అమరావతి,,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌కు వెళ్లి.. నిర్మాణ పనులు స్వయంగా పరిశీలించాలని ఆయన నిర్ణయించారు. శుక్రవారం అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో అన్ని శాఖలపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో రాష్ట్రంలోని నీటి పారుదల శాఖ ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరా తీశారు.పోలవరం ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందంటూ ఈ సందర్భంగా అధికారులను ఆయన ప్రశ్నించారు. దీంతో వారిచ్చిన సమాధానానికి ఆయన సంతృప్తి చెందలేదు. దీంతో ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్లాలని చంద్రబాబు నిర్ణయించారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్ట నిర్మాణంపై సమీక్ష నిర్వహించేవారు. అందులోభాగంగా ఆయన పోలవరం ప్రాజెక్ట్ సైతం దర్శించేవారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్ రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టర్‌ను మార్చారు. ఆ తర్వాత సదరు ప్రాజెక్ట్ నిర్మాణం ఎంత వరకు వచ్చింది... నిర్మాణం ఏ దశలో ఉందో చెప్పే వారే జగన్ ప్రభుత్వంలో కరువయ్యారు. ఇక తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆంధ్ర ఓటరు.. కూటమికి పట్టం కట్టారు. అదీకాక.. ఎన్నికల ప్రచారంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి, రాజధాని అమరావతి నిర్మాణానికి సహయ సహకారాలందిస్తామని ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# భారీ వర్షంతో వాగులో పడి గల్లంతయిన రైతు

**వికారాబాద్,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో భారీ వర్షం కురిసింది. వర్షాలకు జిల్లాలోని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా, మేకవనం పల్లి గ్రామం నుంచి అమ్రదికుర్దు వెళ్లే దారిలో ఉధృతంగా ప్రవహిస్తున్న బండ్ల వాగులో పడి ఓ రైతు గల్లంతయ్యాడు. వాగు దాటే సమయంలో బైక్‌తో సహా మొహతాజ్ అలీ అనే రైతు కొట్టుకుపోయాడు. స్థానికులు వాగులో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడు అమ్రదికాలన్ గ్రామానికి చెందిన మొహతాజ్ అలీగా గుర్తించారు.

# రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు

**రుణమాఫీ అందరికి వర్తింప చేయాలి**

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్**

**హైదరాబాద్,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన ప్రాతిపదికగా ప్రభుత్వం రుణమాఫీ అమలు నిర్ణయంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ ఆంక్షలు గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మూడు విడుతల్లో ఇచ్చేది రూ.6 వేలు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు ఉండగా, కేంద్రం గరిష్టంగా 36.1 లక్షల మంది రైతులకే అమలు చేసిందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామని చెప్పారు. ఇందులో భాగంగా 11 విడుతల్లో రైతుల ఖాతాల్లో రూ.72,910 కోట్లు జమచేశామని తెలిపారు. యాసంగిలో ఎకరాకు రూ.5 వేలు అరకొరగా ఇచ్చి కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకున్నదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. సాగునీళ్లు, కరెంటు, పంటల కొనుగోళ్లలో రైతాంగాన్ని ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

శనివారం । జూన్ । 15 । 2024

జనరల్ న్యూస్ 03

# విద్యార్థుల సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించండి-ఏఐఎస్ఎఫ్

- సీట్ల కోసం ఎక్కువ ఒత్తిడి ఉన్న ప్రాంతాలలో అధిక సీట్లు కేటాయించి నెంబర్ 2 హాస్టలను ఏర్పాటు చేయాలి
- బీసీ సంక్షేమ హాస్టల్లో సీట్లను పెంచండి



**కర్నూలు, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా సమితి తరపున సంక్షేమ భవన్‌లో బిసి సంక్షేమ శాఖ అధికారిని (డిడి ,) వెంకటలక్ష్మి మేడం కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు %ణ%.సోమన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో చాలామంది రైతు రైతు కూలీలు వ్యవసాయ పనుల మీద ఆధారపడుతూ ఇప్పటికే కరువు కాటకాలతో ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నారని ఇటువంటి పరిస్థితుల్లో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు, దరఖాస్తు చేసుకున్న కూడా చాలామంది విద్యార్థులకు సీట్లు రాలేదని దీంతో విద్యార్థులు తీవ్ర నిరాశలు చెందుతా ఉన్నారని తదనంతరం జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ ,బీసీ ,వెనకబడిన సంక్షేమ శాఖ వసతి గృహాలలో అయిన వారి పిల్లలకు సీట్లు వస్తాయన్న కారణం తోటి చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని కానీ జిల్లా వ్యాప్తంగా కూడా చాలా హాస్టల్లలో ఇప్పటికే సీట్లు లేవని చెప్పడం చాలా బాధాకరమైన విషయమని ఇటువంటి తరుణంలో జిల్లా వ్యాప్తంగా బీసీ, ఎస్సీ ,హాస్టల్లో సీట్లను పెంచాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లాలో హాస్టల్లకు సొంత భవనాలు లేవని మౌలిక వస్తువులు సరిగా లేవని విద్యా విద్యాసంవత్సరం ప్రారంభమైందని కానీ ఇప్పుడు ఉన్నటువంటి విద్యార్థులకు గాని నూతనంగా వస్తున్నటువంటి విద్యార్థులకు గాని అవి ఏమాత్రం సరిపోక పోగా వాటి షాకుతో విద్యార్థులకు సీటు కేటాయించకపోవడం బాధాకరమైనటువంటి విషయమని తక్షనమే సీట్ల ఒత్తిడి ఎక్కువ ఉన్నటువంటి వెల్దుర్తి ,పత్తికొండ ,ఆదోని, కోడుమూరు, తదితర ప్రాంతాలలో ప్రతి హాస్టల్కు కూడా హాస్టల్ నెంబర్ 2 పేరుతోటి నూతన హాస్టల్ ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో పాటు సీట్లు రానటువంటి విద్యార్థులను కలుపుకొని సంక్షేమ భవన్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి ఏ.అశోక్ నగర నాయకులు బాలాజీ, అభి, అఖిల్, సూరి ,మెహబూబ్ భాష ,దుర్గన్న ,షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మృతునికుటుంబాన్నిపరమార్శించిన ఎమ్మెల్యేతూడిమేఘరెడ్డి

- దిన కర్మ ఖాండలకు ఆర్థికసాయం చేయూత



**పెబ్బేరు, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో1వ వార్డ్ కు చెందిన ఎద్దుల ఎల్లయ్య,గత వారం మరణించగా పెబ్బేరు మండల పర్యటన లో భాగంగా స్థానిక నేతల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిమృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి కుటుంబసభ్యులకు లకు అండగా ఉంటానని అన్నారు,అనంతరం దశ దిన కర్మఖండలకు మృతుని కుటుంబానికి 5000/ ఆర్థిక చేయూతనిచ్చారు, ఈ కార్యక్రమం లో వనపర్తి బ్లాక్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్ అక్కమ్మ, మండల సీనియర్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, టిఎంఆర్ యువనాయకులు శివ,గుమ్మడం రాం రెడ్డి, మహిళలు, పెంటమ్మ,బొజ్జలమ్మ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

**నంద్యాల/రుద్రవరం, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**



ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి మాట నిలబెట్టుకున్నారని టీడీపీ తాలూకా సోషల్ మీడియా వైస్ ప్రసిడెంట్ మొల్క గుర్రప్ప అన్నారు. మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి 16,347 టీచర్ పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకోవడం, పింఛన్ పెంపు, అన్న క్యాంటీన్లు మళ్ళీపునరుద్ధరణ,ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయడంతో నిరుద్యోగులు, ప్రజల కళ్లలో సంతోషాలతో ఆనందభాష్పాలు వెల్లువెత్తాయని తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- నిద్రావస్థలో మండల విద్యాశాఖాధికారులు
- విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేపడతాం.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్



**దేవనకొండ, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ-1 తిమ్మారెడ్డి,ఎంఈఓ-2 విజయ నిర్మల లకు వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవనకొండ మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలకు అడ్డులేకుండా ఉందని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కాకుండా, యజమాన్యాలే స్వయంగా ఫీజులను నిర్ణయించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రక్తం పీల్చే జలగల్ల గా వేధించి,ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రంగు రంగుల కరపత్రాలతో విద్యార్థులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేసి, మొదట ఒక ఫీజు చెప్పి,పాఠశాలలో చేరాక ఇంకొక ఫీజు వసూళ్లు చేస్తున్నారని అన్నారు.అంతేకాకుండా ఎలాంటి కనీస అర్హతలు లేని వారిని ఉపాధ్యాయులుగా నియమించుకొని, విద్యా బోధన చేస్తున్నారని అన్నారు.మండలంలోని పాఠశాలలకు ఆట స్థలాలు లేవని,కనీస మౌళిక సదుపాయాలు కరువయ్యాయని అన్నారు.కరపత్రాలల్లో కంప్యూటర్ క్లాసులు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు అని ముద్రించి,పాఠశాలల్లో కనీసం కంప్యూటర్ లు కూడా లేవని అన్నారు. అదే విధంగా మండలంలో తెర్నెకల్,పి.కోటకొండ, బి.సెంటర్, ఎం.కె.కొట్టాల,దేవనకొండ గ్రామాల్లో విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలు వెలిశాయని,వాటిని తనిఖీలు చేయడంలో మండల విద్యాశాఖాధికారులు విఫలమయ్యారని విమర్శించారు. మామూళ్ల మత్తులో మునిగి,కార్యాలయాల్లో కుర్చీలకే పరిమితమయ్యారని ఆరోపించారు.కావున ఇప్పటికైనా మండల విద్యాశాఖాధికారులు నిద్రావస్థ నుంచి మేల్కొని, మండల వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించి,ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకొని, పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్,నాయకులు ఈశ్వర్, భరత్,సురేంద్ర,వినోద్ తదితరులు ఉన్నారు.

## బిభవ్ కుమార్‌కు బెయిల్‌పై నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై దాడి చేసిన కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై తమ వైఖరిని కోరుతూ ఢిల్లీ హైకోర్టు శుక్రవారం పోలీసులకు నోటీసులు జారీ చేసింది. స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాలని జస్టిస్ అమిత్ శర్మతో కూడిన వెకేషన్ బెంచ్ ఢిల్లీ పోలీసులను కోరింది. ఈ కేసును జులై 1న విచారణకు కోర్టు లిస్ట్ చేసింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం బిభవ్ కుమార్ జూన్ 12న ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన తర్వాత ఇలా జరిగింది.

## నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి- ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అకుమల్ల శ్రీధర్




**నంద్యాల, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని నంద్యాల పట్టణంలో ఆర్ ఎస్ యు నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించడానికి జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 4వ తేదీన ఈ పరీక్ష ఫలితాలలో 67 మంది విద్యార్థులకి 720 కి 720 మార్కులు వచ్చి జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ రావడం దీనిలో ఏడుగురు విద్యార్థులు ఒకే సెంటర్లో ఉండడం అనేక అనుమానాలు ఉన్నాయి. జూన్ 14 విడుదల కావలసిన నీట్ పరీక్షా ఫలితాలని జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికలు ఫలితాల్లో భాగంగా హడావుడిలో ఉంటే అదే రోజు విడుదల చేయడం అనుమానాలకు గురిచేస్తుంది.దీనిపైన ఇప్పటికే దేశవ్యాప్తంగా నీట్ రాసినటువంటి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షాలను నిర్వహించినటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై సమగ్ర విచారణను సిట్టింగ్ జడ్జితో జరిపించాలని 24 లక్షల మంది మెడికల్ విద్యార్థుల భవిష్యత్తులను కాపాడాలని, మెడికల్ విద్యతో వ్యాపారాన్ని ఆపి జాతీయస్థాయిలో నీట్ పరీక్షలు రద్దు చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ గా మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర విద్యార్థులు ఆర్ ఎస్ యు నాయకుడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ కాప్స్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ బోళ్ళ దేవి నాయుడిని కలిసిన నాయకులు..

- కాపు బలిజల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి ....
- అన్ని రంగాల్లో బలిజలు కాపులు రాణించేలా సహకారం అందించాలి? రాయల్ కాప్స్ నాయకులు



**ఆళ్లగడ్డ, జూన్ 13 (పీపుల్స్ మోటివేషన్):-**

రాయల్ కాప్స్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ బోళ్ళ దేవి నాయుడు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫారం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఏపీ లీగల్ సెల్ చైర్మన్, రాయల్ కాప్స్ లీగల్ సెల్ చైర్మన్ బోళ్ళ బాలాజీ లను గురువారం పలువురు నాయకులు కలిశారు.బి విజయవాడలోని వారి గృహంలో రాయల్ కాప్స్ సభ్యులు రాష్ట్ర గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవరాయుడు, ఏపీ తెలంగాణ యువ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివ రాయల్ టజర్నలిస్టఊ, మండల అధ్యక్షులు బండి రామచంద్రుడు, కలిసి రాజకీయాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బలిజలు కాపులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బలిజలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యపరంగా అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

## మున్సిపాలిటీలో మంచినీటి సమస్య పై కలెక్టర్కు వినతిపత్రం

**పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు. కారుపాకులవెంకట్ రాములు యాదవ్**

**పెబ్బేరు, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరుమున్సిపాలిటీ నందు మంచి నీటి సమస్య ఉన్నందున పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి జిల్లెల చిన్నారెడ్డి, ఆదేశాలతో గౌరవ వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని పెబ్బేరు మున్సిపాలిటీ కమీషనర్, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.



పీపుల్స్ మోటివేషన్
తెలుగు దినపత్రిక
People's Motivation

# నా వంతు చిరు సహాయం : కాకర్ల శాంతి కుమార్





● జూన్ 14 ప్రపంచ రక్త దానం దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన కాకర్ల శాంతి కుమార్

**దేవనకొండ, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

గురువారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా అందరికీ నమస్కారం ప్రపంచ రక్త దాన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన కాకర్ల శాంతి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఆదుకోలేకపోయినా రక్త దానం చేసి ప్రాణాలను కాపాడవచ్చని రక్తదానం అనేది ప్రాణంతో సమానం ఈ రక్త దానం చేసి ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు అని నా అభిప్రాయం నేను అత్యవసర పరిస్థితిలో పది సార్లు రక్తదానం చేశాను రక్తదాత సుఖీభవ రక్తం ఇచ్చిన మనిషి దైవంతో సమానం మనకు తల్లిదండ్రులు జన్మనిస్తే రక్తదాత పునర్జన్మినిస్తాడు రక్తదాత ప్రాణదాత దయచేసి అందరూ వీలైనంత స్వచ్ఛందంగా రక్తం అవసరం ఉన్నవారికి రక్తదానం చేసి వారి ప్రాణాలు కాపాడుదామని నా విన్నపం మరియు కలిసేమియా పిల్లలకి రక్తం చాలా అవసరం ఉంటుంది దయచేసి ప్రతి ఒక్కరూ యువతి యువకులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణా దాతలు అవుదాం అని తెలిపారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా...శంకర్ గౌడ్



**శ్రీరంగాపూర్ /వనపర్తి, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల్ తాటిపాముల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతి పొందారు. 1989సం.లో విధులు చేరిన శంకర్ గౌడ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వనపర్తి జిల్లా మనిగిల్ల %గ్గాఖూ%లో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహించారు. శంకర్ గౌడ్ గారు మణిగిల్ల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నపుడు గత సం. పాఠశాలలో 42 రోజుల అక్షర దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులలో అద్భుతమైన మార్పు తీసుకొచ్చారు. దీంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యాపర్ల జిహెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు, బంధువులు, సాహితి కళావేదిక ప్రతినిధులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పిఆర్టియు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుకి ఘన సన్మానం



**శ్రీరంగాపూర్ /వనపర్తి, జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

విద్యాశాఖలో ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతులలో భాగంగా శ్రీరంగాపూర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా వచ్చిన విష్ణువర్ధన్ రెడ్డి ని పిఆర్టియు టీస్ శ్రీరంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వాగత శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి శ్రీరంగాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్రాభివృద్ధి ధ్యేయం గా నాణ్యమైన విద్యను అందించేందుకు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, ఉపాధ్యాయులకు ఎలాంటి జాప్యం లేకుండా అకడమిక్ మరియు సర్వీసు విషయాలను త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తానని, నిరంతర విద్యాభివృద్ధి కార్యక్రమాలలో అందరం భాగమవుదామని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పిఅర్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ తరపున విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు ఉపాధ్యాయుల సర్వీస్ విషయాలలో ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి చిన్న రాములు , ప్రధాన కార్యదర్శి వసంతపురం రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్, జిల్లా కార్యదర్శి బాల సుబ్రమణ్యం, మండల అసోసియేట్ అధ్యక్షులు బిజ్జ రవి, మండల కార్యవర్గ సభ్యురాలు జ్యోతి నాయనా నంద, మండల కార్యదర్శి ప్రదీప్, కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, శ్రీరంగాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసులకు చిక్కిన ఆన్‌లైన్ వ్యభిచార ముఠా

**పార్క్ మోటల్‌పై దాడిచేసి పట్టివేత**

**హైదరాబాద్,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

హైటెక్ వ్యభిచార ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ముందుగా కస్టమర్‌లను సంప్రదించడం జరుగుతుంది. అనంతరం కస్టమర్‌ల డేటా బేస్‌ను తయారుచేసి.. వారు కోరుకున్న ప్రదేశంలో మహిళలు వారిని కలుసుకునేలా ఏర్పాటు చేస్తారు. కస్టమర్‌కు అనుకూలంగా ఉన్న లాడ్జ్‌ను బుక్ చేస్తారు. ఓ మహిళ కస్టమర్‌లతో లావాదేవీలు జరుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. అనేక మారు పేర్లతో సదరు మహిళ కస్టమర్లను ఆకర్షిస్తోందని తెలుసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పంజాగుట్ట పీఎస్ పరిధిలోని పార్క్ హోటల్‌లోని ఓ గదిపై దాడి చేసి బాధితురాలితోపాటు నిందితుడు కీర్తితేజను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితులు నివాసముంటున్న వివిధ ప్రదేశాలపై దాడి చేసి, పైన పేర్కొన్న ప్రధాన నిర్వాహకులు.. సబ్-ఆర్గనైజర్లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 89,500 నగదు, రెండు కార్లు, రెండు బైక్స్, 18 సెల్‌ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, వివిధ బ్యాంకుల డెబిట్/క్రెడిట్ కార్డ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్







**శ్రీరంగాపూర్ /వనపర్తి ,జూన్ 14 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేసిన ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ వారు మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో పుస్తకాలు చాలక పాత పుస్తకాలను విద్యార్థులకు ఇచ్చేవారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు పుస్తకాలతో పాటు మొదటిసారిగా నోట్ బుక్స్ కూడా ఇవ్వడం జరిగిందని వారు మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, శ్రీరంగాపూర్ ఎంపీటీసీ ఎల్ల స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు డి. విజయమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు వెంకటాపూర్ ,రామరాజు, మద్దిలేటి,యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, బహుజన రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్, శ్రీరంగాపూర్ పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చన మాట ప్రకారం పెన్షన్ పెంచిన బాబు

● అభివృద్ధిపైనా సిఎం చంద్రబాబు దృష్టి

● జగన్ అక్రమాలపై విచారణ జరపాల్సిందే: బుచ్చయ్య చౌదరి

**రాజమహేంద్రవరం,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సాయాన్ని రూ.3వేల నుంచి రూ.4వేలకు సీఎం చంద్రబాబు పెంచారని తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. సంక్షేమంపైనే కాకుండా అభివృద్ధిపైనా తమ ప్రభుత్వం దృష్టి పెడుతోందని చెప్పారు. అన్న క్యాంటీన్లను కూడా తెరిపిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పులు చేసిన అధికారులను విడిచిపెట్టబోమని, చట్టప్రకారం చర్యలుంటాయని బుచ్చయ్య చౌదరి హెచ్చరించారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు పటిష్ఠ చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు కనీసం ప్రొటోకాల్ పాటించలేదు.. ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన మర్యాద కూడా ఇవ్వలేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై విచారణ చేయిస్తామని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎంజగన్మోహన్ రెడ్డిగోరంట్ల బుచ్చయ్య చౌదరి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేశారని, నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చర్యలతో తెలుగు జాతి తీవ్రంగా నష్టపోయిందని, ఇప్పుడు రాష్ట్రాన్ని బాగుచేయాల్సిన అవసరం ఉందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అభిప్రాయపడ్డారు. ఆ బాధ్యత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్నారని అన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటూనే చంద్రబాబు పనులు ప్రారభించారని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పలు కీలక ÷ళ్లపై సంతకాలు చేశారని, భారీగా ఉద్యోగాల భర్తీకి పనులు ప్రారంభించారని బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. 40ఏళ్ల తన అనుభవానికి మంత్రి పదవి వస్తుందని ఆశించానని.. అయినా మంత్రి పదవి రాలేదని తనకు అసంతృప్తి లేదని బుచ్చయ్యచౌదరి అన్నారు. సీఎం చంద్రబాబు మాటతప్పలేదు.. మడమ తిప్పలేదని.. తొలి సంతకంతోనే ఎన్నికల హామీలు నెరవేర్చారని, జగన్ సహా దోపిడీ చేసిన అధికారులను శిక్షించాలని బుచ్చయ్య చౌదరి కోరారు.

## అదుపుతప్పి కట్టెల లారీ బోల్తా

**అక్కడే ఉన్న కానిస్టేబుల్, టీచర్ దుర్మరణం**

**మహబూబాబాద్,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

మహబూబాబాద్ జిల్లాలోఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం మహబూబాబాద్ నుంచి నర్సంపేట కట్టెల లోడుతో వెళ్తున్న లారీ గూడూరు మండల కేంద్రంలో మూలమలుపు వద్ద టర్న్ అవుతుండగా బోల్తా పడింది. అదే సమయంలో అక్కడే రోడ్డుపై నిలిచి ఉన్న గూడూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ దనసరి పాపారావు, సీఆర్‌టీ టీచర్ చింత దేవేందర్‌పై పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలు కాగా అతడిని గూడూరు హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్, లారీ క్లీనర్ ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితు కుటుంబాలకు న్యాయం చేయాలని గిరిజన సంఘాలు వచ్చి రోడ్డుపై పైఠాయించి ధర్నా నిర్వహించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రామ్ నాద్ కేకన్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానిక పోలీసుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్డుపై పడి ఉన్న కట్టెల లారీ క్లియర్ చేయించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జూలై 7నుంచి ఆషాఢ బోనాలు




**గోల్కొండ ఉత్సవాలతో ప్రారంభం**

**హైదరాబాద్,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

ఏటా జరిగే ఆషాఢ బోనాలు జూలై7న ప్రారంభం కానున్నాయి. గోల్కొండ బోనాలతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో అమావాస్య తర్వాత వచ్చే గురువారం లేదా ఆదివారం గోల్కొండ కోటపై గల శ్రీ ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈసారి ఆషాఢంలో అమావాస్య జూలై 5న వస్తుంది. తరువాత వచ్చే ఆదివారంజూలై 7 నుంచి బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇక్కడ మొదటి పూజ జరిగిన తర్వాత తెలంగాణలోని ఇతర ఆలయాల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గోల్కొండ తర్వాతనే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్‌దర్వాజ మహంకాళి ఆలయంలో పూజలు జరుగుతాయి. ఆషాఢమాసంలో చివరి రోజు గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. దీంతో బోనాల ఉత్సవాలు సమాప్తం అవుతాయి. గోల్కొండ కోటపై గల శ్రీఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో జూలై 7నుంచి నెల రోజుల వరకు ప్రతీ గురువారం, ఆదివారం బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరం నలు మూలల నుంచే గాక, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. గోల్కొండ బోనాల ట్రస్ట్‌బోర్డు కమిటీ పదవీకాలం ముగియడంతో దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలవుతుందని వారు తెలిపారు. ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష పదవికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే చాలామంది రాష్ట్ర మంత్రులను కలుస్తూ తనకు అవకాశం కల్పించాలని కోరారు.

# తీహార్ జైలులో కవితతో కెటిఆర్ ములాఖాత్

**న్యూఢిల్లీ,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితతో ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ములాఖత్ అయ్యారు. కవిత యోగ క్షేమాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకురావడం కోసం ఆమె కుటుంబం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉంది కానీ ఆ ప్రయత్నాలన్నింటికీ దర్యాప్తు సంస్థలు బ్రేకులు వేస్తూనే ఉన్నాయి. ఎప్పుడు బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినా కూడా దర్యాప్తు సంస్థలు కొత్త విషయాలను వెలుగులోకి తీసుకు వస్తున్నారు. దీంతో బెయిల్ వాయిదా పడుతూనే ఉంది.

# టూవీలర్‌ను ఢీకొన్న బస్సు: ఒకరు మృతి

**రాజన్నసిరిసిల్ల,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రుద్రంగి గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకుల్లో గండి అజయ్(19)అక్కడికక్కడే మృతి చెందాడు. బోయిని సంతోష్ అనే మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని హాస్పిటల్‌కు తరలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అజయ్ మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# పోలీస్ వ్యవస్థలో మార్పులకు కృషి

**హోంమత్రి వంగలపూడి అనిత స్పష్టీకరణ**

**అమరావతి,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

పోలీసు వ్యవస్థలో మార్పు తీసుకు వస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. చంద్రబాబు పాలన అంటేనే శాంతిభద్రతలు పూర్తి స్థాయిలో ఉంటాయనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. అలాగే జవాబుదారీ తనం కూడా ఉంటుందని అన్నారు. గతంలో లాగా కక్షసాధింపు కార్యక్రమాలు ఉండవని అన్నారు. కొంతమంది పోలీసు అధికారులు పద్ధతి మార్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. మార్పు లేకపోతే తామే మారుస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉండబోవు, వారు స్వేచ్ఛగా తిరగవచ్చని అన్నారు. హోంమంత్రిగా తనను నియమించడంపై అనిత మాట్లాడుతూ... మాచర్లలో చంద్రయ్య వంటి హత్య కేసులను రీ ఓపెన్ చేస్తాం, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ అంశంపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారని అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, గత ఐదేళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అక్రమ కేసులు అన్నింటిపై కూడా సమీక్ష తప్పని సరిగా ఉంటుందని స్పష్టం చేశారు. చివరకు చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని కూడా శాసనసభ వేదికగా కించపరిచారని మండిపడ్డారు. చంద్రబాబు ఈ సంఘటనతో కన్నీటి పర్యంతమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కన్నీటితో రాష్ట్రంలో రాజకీయంగా ఉప్పెన వచ్చిందన్నారు. అందుకే ప్రజలు ఇలాంటి ఫలితాన్ని ఇచ్చారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలన రావాలని, శాంతిభద్రతలు బాగుండాలనే కోరుకునే ఆయనకు పట్టం కట్టారని అన్నారు. విశాఖలో డాక్టర్ సుధాకర్‌ను ఏ విధంగా హత్య చేశారో చూశామన్నారు. విశాఖలో వారి కుటుంబ సభ్యులను కూడా వెళ్లి కలుస్తానని చెప్పారు. టీడీపీ కార్యకర్తలు, నేతలు, మహిళలు, సామాన్య ప్రజలు ఎవరూ కూడా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. తనకు కీలకమైన హోంశాఖ అప్పగించిన చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, ఎన్డీఏ నేతలకు కృతజ్ఞతలు చెబుతున్నానని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# పాలనపై దృష్టి సారించిన చంద్రబాబు

**18న కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ**

**అసెంబ్లీ సమావేశాలను ఖరరారు చేసే యోచన**

**అమరావతి,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ఇక పాలనను పట్టాలకు ఎక్కిం చేందుకు కసరత్తు చేస్తున్నారు. తొలిదశలో ఇచ్చిన హామీల మేరకు సిఎం నారా చంద్రబాబు నాయుడు పలు పథకాలకు సంతకాలు చేశారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్య తలు స్వీకరించగా, మంత్రివర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ నెల 18న మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు సంబంధించి మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. అలాగే ఈ నెల 19న అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే మంత్రులుగా పలువురు బాధ్యతలు స్వీకరించారు. వీరికి శుక్రవారం శాఖలను కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటివరకు వస్తున్న సమాచారం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎంతోపాటు గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పజెప్తారని చెబుతున్నారు. అలాగే నారా లోకేష్‌కు గతంలో మాదిరిగానే ఐటీతోపాటు అర్బన్ మంత్రిత్వ శాఖను కట్టబెట్టే అవకాశం ఉంది. మిగిలిన మంత్రులకు వారి సామర్థ్యాన్ని బట్టి శాఖలను చంద్రబాబు నాయుడు అప్పగిస్తారని చెబుతున్నారు. గురువారం సాయంత్రం నాటికి శాఖల కేటాయింపు పక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని అనుకున్నారు. కానీ శాఖలను ప్రకటించలేదు. తెలుగుదేశం నేతృత్వంలోని కోటను రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కొన్ని కీలక మార్పులు దశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాల పేర్లను మాచనన్నట్లు తెలుస్తోంది. పింఛన్ పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు మార్పు చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. వీటితోపాటు మిగిలిన పథకాలకు పేర్లు మార్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు నాటి సీఎం జగన్, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేర్లు ఎక్కువగా ఉన్నాయి. వీటి పేర్లను మార్చి ఎన్టీఆర్ తోపాటు ఇతర ముఖ్యమైన నాయకుల పేర్లు పెట్టే అవకాశం ఉంది. పింఛన్ పథకానికి వైఎస్సాఆర్ పేరును తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. ఇప్పటికే పెన్షన్ పెంచుతూ సీఎం చంద్రబాబు నాయుడు సంతకాన్ని కూడా చేశారు. ఈ నేపథ్యంలోనే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రూ.3 వేలు ఉన్న పెన్షన్ రూ.4 వేలకు పెంచుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, మత్స్యకారులు, కల్లు గీత కార్మికులు, డప్పు కళాకారులు, ఊఎ÷ఎ బాధితులు, హిజ్రాలకు ఇప్పటివరకు 3000 పెన్షన్ ఇస్తుండగా ఇకపై నాలుగు వేలు చెల్లించనున్నారు. దివ్యాంగులకు ప్రస్తుతం మూడు వేలు ఇస్తుండగా, ఇకపై ఆరు వేలు ఇవ్వనున్నారు. కుష్టు వ్యాధితో వైకల్యం సంభవించినవారికి ఆరువేలు చెల్లించనున్నారు. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజీకి ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్థులకు పదివేలు చెల్లించనున్నారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు వచ్చే నెల నుంచి అందించనున్నారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా మరోమారు పేరును మార్చనున్నారు.

# ఎపి టిడిపి కొత్త అధ్యక్షుడిగా పల్లా

- **చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాసరావు**

**అమరావతి,జూన్14(పీపుల్స్ మోటివేషన్) :**

ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును నియమించారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న అచ్చన్నాయుడు మంత్రివర్గంలో చేరడంతో పల్లాను నియమించారు. ఈ మేరకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. టీడీపీ అధ్యక్షుడిగా తనను ప్రకటించడంతో నేడు పల్లా శ్రీనివాసరావు చంద్రబాబును కలిశారు. పల్లాకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఇటీవల జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌పై భారీ మెజార్టీతో పల్లా శ్రీనివాసరావు గెలుపొందారు. రాష్ట్రంలో అత్యధికంగా 95,235 ఓట్ల తేడాతో పల్లా గెలుపొందారు. ఈ నేపథ్యంలో బీసీ-యాదవ వర్గానికి చెందిన పల్లాను చంద్రబాబు ఎంపిక చేశారు. ఇప్పటి వరకు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు వ్యవహరించిన విషయం తెలిసిందే. అచ్చెన్నాయుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టడంతో టీడీపీ అధ్యక్షునిగా వేరే వారిని నియమించాలని చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు పల్లా శ్రీనివాసరావును నియమించడంతో టీడీపీ కేడర్ అభినందనలు చెబుతున్నారు.

# కువైట్‌లో మరణించిన వారి మృతదేహాలు తరలింపు

**కేరళకు చేరుకున్న 45మంది భౌతిక కాయాలు**

**కొచ్చి,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో బుధవారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 49 మంది కార్మికులు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు. ఇప్పుడు ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఉదయం ఆ విమానం భారత్‌కు చేరుకుంటుందన్న సమాచారంతో బాధిత కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వచ్చాయి. దాంతో ఆ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారిపోయింది. అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్రమంత్రి సురేశ్ గోపి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్‌తో పాటు పలువురు విమానాశ్రయంలో ఉన్నారు. మృతదేహాలను తరలించేందుకు భారత వాయుసేన గురువారం రాత్రి ఓ విమానాన్ని కువైట్ చేరుకొంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వం.. అక్కడి పరిస్థితుల్ని పర్యవేక్షించేందుకు, మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి కీర్తివర్ధన్‌ను అక్కడకు పంపింది. మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా.. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు. ఏపీకి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలిన వారు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దాంతో కొచ్చి తర్వాత ఈ విమానం దిల్లీకి వెళ్లనుంది.

# తెలంగాణను రోల్‌మాడల్‌గా నిలబెడతాం: కోమటిరెడ్డి

**నల్లగొండ,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మూడు -నాలుగేళ్లలో మూసీ నదిని సుందరీకరిస్తామని చెప్పుకొచ్చారు. వచ్చే మూడేళ్లలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్ లను మంత్రి కోమటిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రగతి భవన్, ఫామ్ హౌస్ కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్ చదువు గురించి ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి?ందని .. పాఠశాలల నుండి విశ్వవిద్యాలయం వరకు విద్యావ్యవస్థను పటిష్ట పరచడమే ప్రభుత్వం ముందున్న ధ్యేయమని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఏర్పడి పదే÷-ళ్లైనా అసలైన రాష్ట్రం డిసెంబర్ 3 న వచ్చిందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# జూలై6న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**భారీగా ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అధికారులు**

**హైదరాబాద్,జూన్ 14(పీపుల్స్ మోటివేషన్):**

బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం జూలై 9న వైభవంగా జరుగనుంది. వీటిని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. జూలై 8న ఒగ్గు కళాకారులతో పుట్టమన్ను తెప్పించడంతో పాటు ఎస్ఆర్‌నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఎదుర్కోళ్లు, (శాక్తేయముగా) నిర్వహిస్తూ ఎల్లమ్మ దేవాస్థానం వరకు ఊరేగింపుగా రావడంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 9న ఆలయానికి తూర్పు ముఖంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో అమ్మవారి కల్యాణం నిర్వహిస్తారు. 10వ తేది 6 గంటలకు కల్యాణం వీక్షించేందుకు రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చే భక్తులతో రథోత్సవ కార్యక్రమం ఉంటుంది. దీంతో ఉత్సవాలు ముగుస్తాయి. గత సంవత్సరం నిర్వహించిన కల్యాణానికి భక్తులకు ఎలాంటీ అసౌకర్యాం కలుగకుండా మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నెల రోజుల ముందుగానే వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించేవారు. ఈ సారి మాత్రం కల్యాణ సమయం దగ్గర పడుతున్నా ఏర్పాట్లు, ఆలయ సుందరీకరణపై ఆలయ చైర్మన్, అధికారులు పెద్దగా దృష్టి సారించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈవో నాగరాజు లాంగ్ లీవ్‌లో ఉండడం ఇన్‌చార్చి ఈవోగా బాధ్యతలు తీసుకున్న జ్యువెల్లరీ ఇన్‌స్పెక్షన్ అధికారి(జేవివో) అంజలి దేవి ఏర్పాట్లపై దృష్టి సారించాలని కోరుతున్నారు. గత సంవత్సరం అమ్మవారి కల్యాణం వీక్షించేందుకు అంచనాలకు మించి భక్తులు 10 లక్షల మంది విచ్చేశారు. ఈ సారి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయనున్న నేపథ్యంలో సౌకర్యాలపై అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# అనుకున్నట్టుగానే పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం

**పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ శాఖలు**

**అమరావతి,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

అనుకున్నట్లుగానే పవన్ కల్యాణ్ డిప్యూటి సిఎంగా తను కోరుకున్న పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను సాధించారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో నూతనంగా ఎన్నుకోబడిన కూటమి ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఏయే శాఖకు ఎవరెవరు మంత్రి అనే విషయాన్ని శుక్రవారం వరకు ప్రకటించలేదు. ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు తిరుపతిలో తన మొక్కులు తీర్చుకుని, గురువారం సాయంత్రం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు అంటే శుక్రవారం.. కేబినెట్ మినిస్టర్స్ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అనే విషయాన్ని చంద్రబాబు ప్రకటించక ముందే కేంద్ర మంత్రి అమిత్ షా, మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ప్రకటించారు. డిప్యూటీ సీఎంతో పాటు హోమ్ మినిస్టర్ కూడా పవన్ కళ్యాణెళి అనేలా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో ప్రచారం జరిగినా.. ఫైనల్‌గా పవన్ కళ్యాణ్‌కు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా నియమిస్తూ అధికారికంగా విడుదల చేసిన జాబితాలో ప్రకటించారు. పవన్ కళ్యాణ్‌కు కూడా ఈ శాఖలపై ఆసక్తి ఉన్నట్లుగా కూడా వార్తలు వైరల్ అయ్యాయి. ఇక ఈ ప్రకటనతో ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులు, యువతకు అవకాశాలు

**అవసరమైన మేరకు స్కిల్ శిక్షణ**

**విద్యార్థులతో చంద్రబాబు**

**అమరావతి,జూన్14(పీపుల్స్ మోటివేషన్):**

మన విద్యార్థులు, యువత కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అన్వేషించాలని భావిస్తున్నాం. ఇంట్లో ఉంటూ పనిచేసుకునే రిమోట్ ఉద్యోగాలు అందుబాటులో ఉంటే చదువుకుంటూనే పనిచేసుకునే వీలుంటుంది. దీనికోసం మండల కేంద్రాలు, పట్టణాల్లో కొన్ని రిమోట్ వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఇంట్లో.. లేదా అక్కడికి వెళ్లి పనిచేసుకోవచ్చు. ఉద్యోగవకాశాలు పెంచడమే మా మొదటి లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నైపుణ్యగణన దస్త్రంపై సంతకం చేసిన తర్వాత ఆయన... తద్వారా లబ్ధిపొందే విద్యార్థులు, యువతతో కాసేపు ముచ్చటించారు. అందరికీ ఐటీ అంటే ఆసక్తి ఉండదు. హోటల్ మేనేజ్‌మెంట్, ఫిల్మ్ మేకింగ్ వంటి ఇతర రంగాల్లోనూ అవకాశాలు అందుకునేలా యువతను ప్రోత్సహించాలని కొందరు కోరారు. ఇది చాలా మంచి ఆలోచన. ఉదాహరణకు పవన్‌కల్యాణ్‌కు ఆయన అన్నయ్య చిరంజీవి కొంత నటన నేర్పించారు. దాన్ని అందిపుచ్చుకుని ఆయన స్వయంకృషితో పైకి ఎదిగారు. అందరికీ అలాంటి ఆసరా లభించదు. ప్రభుత్వంగా మేము ఆ బాధ్యత తీసుకుంటాం. అవకాశాలు బాగుండే రంగంలో నైపుణ్యశిక్షణ ఇప్పిస్తాం. విదేశాల్లో నర్సు ఉద్యోగాలకు డిమాండు ఉంది. అలాంటి రంగాల్లో ప్రోత్సహిస్తాం అని సిఎం అన్నారు. యువత స్టార్టప్‌లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సాయం చేయాలన్నారు. యువతకు సరైన శిక్షణ, చేయూత లభించకపోవడం వల్లే స్టార్టప్‌లు విఫలమయ్యాయి. ఈ సమస్యల్ని అధిగమించేలా ప్రణాళిక రూపొందించి సాయం అందిస్తాం. నాణ్యమైన విద్య లభించేలా రాష్ట్రమంతటా ఇంజినీరింగ్ కళాశాలలు పెంచాం. దాన్ని అందిపుచ్చుకుని మనవాళ్లు ప్రపంచమంతటా విస్తరించారు. తెదేపా ప్రభుత్వం వల్ల వారికి మంచి జరిగిందని భావించి సొంత డబ్బులు పెట్టుకుని ఏపీకి వచ్చి ఓట్లు వేశారు. దాన్ని నేను ఎప్పటికీ మరిచిపోనని చంద్రబాబు అన్నారు.

# ముంచుకొస్తున్న భారీ ముప్పు..




మార్కెట్ ట్రెండ్స్‌తో పాటు సమాజ స్థితిగతులు గతంతో పోల్చి చూస్తే ప్రస్తుతం బాగానే ఉన్నాయి. కొన్ని దేశాలు మినహా చాలా దేశాల్లో పేదరికం కంట్రోల్‌లోనే ఉంది. ప్రస్తుత విషయం పక్కన పెట్టి 2008 ఆర్థిక సంక్షోభం గురించి కొంత మంది నిపుణులు గుర్తు చేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో 2008కి మించి ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని వివరిస్తున్నారు. భారీ ఆర్థిక సంక్షోభానికి సంబంధించిన రాబోయే రోజుల్లో స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యే ప్రమాదం ఉందని ప్రముఖ యూఎస్ ఆర్థికవేత్త హ్యారీ డెంట్ హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థ అనేది బుడగ మాదిరి ఉందని అది ఎప్పటికైనా పేలిపోయే అవకాశాలు చాలా ఉన్నాయని హెచ్చరించారు. సాధారణంగా హ్యాంగోవర్‌ను నయం చేయాలనుకుంటే ఎక్కువ తాగాలని చెబతూ ఉంటారు. ఆర్థిక వ్యవస్థలు కూడా ప్రస్తుతం అలాగే తయారయ్యాయని అదనపు డబ్బుతో ఆర్థిక వ్యవస్థను ముంచెత్తడం వల్ల మొత్తం ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలికంగా మెరుగుపడుతుందని భావిస్తారని అది చాలా సందర్భాల్లో ఫెయిల్ అయ్యిందని పేర్కొంటున్నారు. డెంట్ 1989లో జపనీస్ అసెట్ ప్రైస్ బబుల్ బర్స్ట్, 2000లో డాట్-కామ్ క్రాష్ గురించి కచ్చితంగా అంచనా వేశాడు. ముఖ్యంగా జనాభా ధోరణులు, ఆర్థిక విషయాలు, మార్కెట్ విశ్లేషణపై తన అంచనాలను కచ్చితంగా పేర్కొటూ ఉంటారు. ప్రస్తుత విషయానికి వస్తే 2008 సంక్షోభం పెద్ద సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాడు. ఎస్అండ్ పీ ఎగువ నుంచి 86 శాతం, నాస్‌డాక్ 92 శాతం క్షీణించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడానికి ఫెడరల్ రిజర్వ్ యొక్క వేగవంతమైన ద్రవ్య విధానం కఠినతరం చేయడం వల్ల వచ్చే ఏడాది ప్రారంభంలో నుండి మధ్య మధ్యలో పతనం సంభవించవచ్చని డెంట్ అంచనా వేశారు.

# 15 నెలల రికార్డును బద్దలుకొట్టిన ద్రవ్యోల్బణం..



దేశంలో టోకు ద్రవ్యోల్బణం రేటు పెరిగి 15 నెలల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. టోకు ద్రవ్యోల్బణం మే 2024లో 2.61 శాతానికి చేరుకుంది. అంతకు ముందు నెలలో అంటే ఏప్రిల్ 2024లో టోకు ద్రవ్యోల్బణం రేటు 1.26 శాతంగా ఉంది. ఏడాది క్రితం ఇదే కాలంలో అంటే మే 2023లో -3.8 శాతంగా ఉంది. ఈరోజు విడుదలైన టోకు ద్రవ్యోల్బణం రేటు గణాంకాలు ఫిబ్రవరి 2023 తర్వాత అత్యధికం. ఆహార పదార్థాల ధరలు, ముఖ్యంగా కూరగాయలు, తయారీ వస్తువుల ధరలు పెరగడం వల్ల మే నెలలో వరుసగా మూడో నెలలో టోకు ద్రవ్యోల్బణం 2.61 శాతానికి పెరిగింది. టోకు ధరల సూచీ-టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారంగా ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 1.26 శాతంగా ఉంది. మే 2023లో ఇది మైనస్ 3.61 శాతం. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గింది.. టోకు ద్రవ్యోల్బణం పెరిగింది మేలో టోకు ద్రవ్యోల్బణం పెరుగుదల మే నెల రిటైల్ ద్రవ్యోల్బణం రేటు గణాంకాలకు భిన్నంగా ఉంది. ఈ వారం ప్రారంభంలో విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. మే నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 4.75 శాతానికి తగ్గింది. ఇది ఒక సంవత్సరం కనిష్ట స్థాయి. వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో, "మే 2024 లో ద్రవ్యోల్బణం రేటు పెరగడానికి ప్రధాన కారణాలు ఆహార వస్తువుల ధరలు, ఆహార వస్తువుల తయారీ ఖరీదైనవి, ముడి పెట్రోలియం, సహజ వాయువు ధరలు, ఖనిజాలు, చమురు ధరల్లో పెరుగుదల ఉంది." అని పేర్కొంది. డబ్ల్యూపీఐ డేటా ప్రకారం.. ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం మేలో 9.82 శాతం పెరిగింది, ఏప్రిల్‌లో ఇది 7.74 శాతంగా ఉంది. కూరగాయల ద్రవ్యోల్బణం మేలో 32.42 శాతంగా ఉంది. ఏప్రిల్‌లో 23.60 శాతంగా ఉంది. ఉల్లి ద్రవ్యోల్బణం 58.05 శాతం కాగా, బంగాళదుంప ద్రవ్యోల్బణం 64.05 శాతంగా ఉంది. పప్పు దినుసుల ద్రవ్యోల్బణం మేలో 21.95 శాతంగా ఉంది. ఇంధనం, విద్యుత్ రంగంలో ద్రవ్యోల్బణం రేటు 1.35 శాతంగా ఉంది, ఇది ఏప్రిల్‌లో 1.38 శాతం కంటే స్వల్పంగా తక్కువగా ఉంది. తయారీ వస్తువుల ద్రవ్యోల్బణం 0.78 శాతంగా ఉంది, ఇది ఏప్రిల్‌లో మైనస్ 0.42 శాతంగా ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధానాన్ని రూపొందించేటప్పుడు ప్రధానంగా రిటైల్ ద్రవ్యోల్బణం రేటును దృష్టిలో ఉంచుకుంటుంది. ఈ నెల ప్రారంభంలో ఆర్‌బిఐ వరుసగా ఎనిమిదోసారి వడ్డీ రేటును కొనసాగించాలని నిర్ణయించింది.

## ఉచిత సిమ్ కార్డ్‌పై వేటు




టెలికం కంపెనీల మధ్య ఉన్న పోటీ వల్ల ఇప్పటి వరకు సిమ్ కార్డులు ఉచితంగా అందించాయి. ప్రస్తుతం దేశంలో బిఎస్ఎన్ఎల్ మినహా మూడు ప్రయివేటు టెల్కోలు మాత్రమే మిగలడంతో టెలికం మార్కెట్‌పై గుత్తాధిపత్యం పెరిగింది. క్రమంగా చార్జీలు పెంచుతూ.. వినియోగదారులపై భారం మోపుతున్నాయి. ఇదే క్రమంలో సిమ్ కార్డులను ఉచితంగా జారీ చేసిన కంపెనీలు.. ఇకపై కొత్త కనెక్షన్లకు ఛార్జీ వసూలు చేయనున్నాయి. ఇందుకోసం టెలికం రెగ్యూలేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదనలు సిద్ధం చేసిందని సమాచారం. ఫోన్ నంబర్‌కు, ల్యాండ్‌లైన్ నంబర్‌కు ఛార్జీలు వసూలు చేయాలని యోచిస్తోందని రిపోర్టులు వస్తున్నాయి. సహజ వనరుల్లానే ఫోన్ నంబర్ కూడా చాలా విలువయ్యిందని ట్రాయ్ భావిస్తుందని ఓ ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కానీ.. ఇంతకాలం ఈ విషయాన్ని ఎవరి ప్రయోజనం కోసం పట్టించుకోలేదో స్పష్టం చేయలేదు. తక్కువ వినియోగ నంబర్ల విషయంలో ఆయా కంపెనీలకు జరిమానా విధించాలని ట్రారు యోచిస్తోంది.

## బిగ్ సిలో సామ్‌సంగ్ గెలాక్సీ ఎఐ సూపర్ సేల్




ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎఐ సిరీస్ మొబైల్స్‌ను తాము అందుబాటులోకి తెచ్చామని బిగ్ సి ఫౌండర్, సిఎండి బాలు చౌదరి తెలిపారు. ఈ ఫోన్ల సూపర్ సేల్ తమ సంస్థ షోరూమ్‌లలో జూన్ 14 తేదీ నుంచి ప్రారంభమవుతుందన్నారు. అంతర్జాతీయంగా అత్యంత పేరు ప్రఖ్యాతులు పొందిన గెలాక్సీ ఎఐ సిరీస్ మొబైల్ ఫోన్ల సూపర్ సేల్ తెలుగు రాష్ట్రాలలోని తమ షోరూంలల్లో లభ్యమవుతాయన్నారు. వీటి ప్రారంభపు ధర రూ.39,999గా ఉందన్నారు. సర్కిల్ టు సెర్చ్, లైవ్ ట్రాన్స్‌లేట్, చాట్ అసిస్ట్, నోట్ అసిస్ట్, 50 ఎంపి అడాప్టివ్ పిక్సెల్ టెక్నాలజీ తో కూడిన కెమెరా, నైటోగ్రఫీ, ఎఐ ఎడిట్ కెమెరా, గేమింగ్, స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3, బిగ్గర్ వేపర్ ఛాంబర్ తదితర అత్యంత అధునాతన ఫీచర్లు ఈ ఫోన్‌లో ఉన్నాయన్నారు. వీటిని జీరో డౌన్ పేమెంట్, 24 నెలల నో కాస్ట్ ఇఎంఐ వంటి సదుపాయాలు లభిస్తాయని తెలిపారు. వీటి కొనుగోళ్లపై రూ.16000 వరకు ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్, రూ 18,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆకర్షణీయమైన ఆఫర్లు లభిస్తాయన్నారు.

# కార్పొరేట్లకు రూ.5 లక్షల కోట్ల రుణాలు..!



న్యూఢిల్లీ : కార్పొరేట్ల రుణాల డిమాండ్‌లో భారీ పెరుగుదల ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్ దినేష్ కుమార్ ఖరా అన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు సంబంధించి ప్రస్తుతం రూ. 5 లక్షల కోట్ల విలువైన రుణాల జారీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కార్పోరేట్‌ల వద్ద పుష్కలంగా నగదు నిల్వలు ఉన్నప్పటికీ.. ఇంతక్రితం మాదిరిగా కాకుండా, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సామర్థ్య విస్తరణకు నిధులు సమకూర్చేందుకు రుణాలను కోరుతున్నారని తెలిపారు. టర్మ్ లోన్ శాతాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించామన్నారు. వర్కింగ్ మూలధనం వినియోగంలో పెరుగుదల ఉందని.. ప్రస్తుత రుణ డిమాండ్ స్పష్టం చేస్తుందన్నారు. ఈ మార్పులు గణనీయమైన ప్రయివేటు రంగ అవకాశాలను సూచిస్తాయని ఖరా తెలిపారు. రుణాల విలువను సృష్టించేందుకు ఎస్‌బిఐ మంచి స్థానంలో ఉందన్నారు. ప్రాసెసింగ్ ప్రక్రియలోని కొత్త ప్రతిపాదనలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. దాదాపు రూ.5 లక్షల కోట్ల విలువ చేసే అప్పుల కోసం తమ వద్ద కార్పొరేట్లు ప్రతిపాదనలు పెట్టారన్నారు. ఈ ఏడాది రిటైల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఇ రుణాల రంగాలలో 16 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని అంచనా వేశారు. రిటైల్, అగ్రికల్చర్, ఎంఎస్ఎంఇ రుణాలకు సంబంధించి తమకు ఎలాంటి సవాళ్లు లేవని ఖరా తెలిపారు. ఈ రంగాలకు గత ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ.21 లక్షల కోట్ల రుణాలు జారీ చేశామన్నారు. అధిక వడ్డీ రేట్లు ఉన్నప్పటికీ ఎస్‌బిఐ రిస్క్ అసెస్‌మెంట్, పూచీకత్తు ప్రక్రియల పటిష్టంగా ఉందన్నారు. వడ్డీ రేట్ల ప్రభావం రుణ పుస్తకం నాణ్యతపై ప్రభావం చూపిస్తాయని భావించడం లేదన్నారు. గృహాలు, వాహన రుణాలపై ఎలాంటి ఒత్తిడి లేదన్నారు. మొత్తం రిటైల్ పోర్ట్‌ఫోలియోలో స్థూల ఎన్‌పిఎలు 0.7 శాతంగా మాత్రమే ఉన్నాయన్నారు. ఇది తమ పూచీకత్తు ప్రమాణాలు, సరైన నాణ్యమైన వ్యాపారాన్ని ఎంచుకునే తమ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. తనఖా, కారు రుణాలను పూచీకత్తుతో చెల్లించడంతో తమకు అవకాశాలు పెరుగుతున్నాయని.. ఈ విభాగాల్లో ఎటువంటి సవాళ్లు లేవన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । జూన్ । 15 । 2024

జనరల్ న్యూస్ 07

## అదానీ చేతికి పెన్నా సిమెంట్

న్యూఢిల్లీ : గౌతం అదానీ సిమెంట్ తయారీ రంగంపై మరింత పట్టును పెంచుకుంటున్నారు. ఇప్పటికే అంబుజా, ఎసిసి సిమెంట్స్‌లో వాటాలు కొనుగోలు చేశారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా పని చేస్తోన్న పెన్నా సిమెంట్ ఇండిస్ట్రీస్ లిమిటెడ్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. దీన్ని అదానీకి చెందిన అంబుజా సిమెంట్ ద్వారా రూ.10,422 కోట్లకు కొనుగోలు చేయడానికి ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. పెన్నా సిమెంట్‌ను సొంతం చేసుకోవడం ద్వారా అదానీ గ్రూప్ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి 89 మిలియన్ టన్నులకు పెరగనుంది. ఈ కొనుగోలు వల్ల దేశంలో అదానీ గ్రూప్‌పకు సిమెంట్ రంగంలో మార్కెట్ వాటా మరో 2 శాతం పెరగనుండగా.. దక్షిణాదిలో 8 శాతానికి చేరనుందని అంచనా. పెన్నా ప్రతాపరెడ్డి, ఆయన కుటుంబసభ్యుల నుంచి నూరు శాతం షేర్లను అంబుజా కొనుగోలు చేయనుంది. పెన్నాకు ఎపి, తెలంగాణ, రాజస్థాన్‌లో సిమెంట్ ప్లాంట్లు ఉన్నాయి.

## జీఎస్‌టీ మండలి సమావేశం 22న

న్యూఢిల్లీ : ఎనిమిది నెలల విరామం తర్వాత జీఎస్‌టీ మండలి సమావేశం ఈనెల 22న జరగనుంది.ఆన్‌లైన్ గేమింగ్ రంగానికి 28% జీఎస్‌టీ అమలుపై ఇందులో సమీక్షించే అవకాశం ఉంది. 'కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్‌టీ మండలి 53వ సమావేశం జూన్ 22న దిల్లీలో జరుగుతుంద'ని జీఎస్‌టీ మండలి కార్యాలయం వెల్లడించింది. జీఎస్‌టీ మండలి 52వ సమావేశం 2023 అక్టోబరు 7న జరిగింది. 53వ సమావేశంలో చర్చించే అంశాల వివరాలు మండలి సభ్యులకు ఇంకా చేరాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జీఎస్‌టీ మండలి తొలి సమావేశం ఇదే. ఆన్‌లైన్ గేమింగ్ రంగంపై 28% జీఎస్‌టీ 2023 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వచ్చింది. ఆరు నెలల తర్వాత అంటే 2024 ఏప్రిల్‌లో దీనిపై సమీక్ష జరుపుతామని అప్పట్లో జీఎస్‌టీ మండలి తెలిపింది. కానీ సార్వత్రిక ఎన్నికల కారణంగా ఏప్రిల్ నుంచి జీఎస్‌టీ మండలి సమావేశం జరగలేదు. అందువల్లే జూన్ 22న జరిగే సమావేశంలో దీనిపై సమీక్ష జరగొచ్చని భావిస్తున్నారు. ఇదే కాకుండా పన్ను రేట్ల హేతుబద్ధీకరణ అంశం కూడా జీఎస్‌టీ మండలి వద్ద పెండింగ్‌లో ఉంది. రేట్ల హేతుబద్ధీకరణపై సూచనలు ఇచ్చేందుకు ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి సురేశ్ కుమార్ కన్నా నేతృత్వంలో ఒక కమిటీని గతంలో ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేలా తుది నివేదిక సమర్పించేందుకు కమిటీకి తాజా సమావేశంలో గడువు నిర్దేశించే అవకాశాలున్నాయి. జౌళి, ఎరువులకు ఇన్‌వర్టెడ్ సుంకం (తుది ఉత్పత్తిపై కంటే ముడి సరుకు పైనే పన్ను రేట్లు ఎక్కువగా ఉండటం) అంశం పైనా చర్చించే అవకాశం ఉంది.

# ఆధునిక కవిత్వానికి ఆద్యుడు

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావుగా లబ్ద ప్రతిష్ఠులైన శ్రీశ్రీ (ఏప్రిల్ 30, 1910 – జూన్ 15, 1983). విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వారిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షులుగా, సినిమా పాటల రచయితగా ఆయన సుప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికులు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిదనొక్కటి ఆహుతిచ్చానని గర్జించిన.. విప్లవ కవి.. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన మహాకవి. తెలుగు పాటకు కావ్య గౌరవం కల్పించిన మహాకవి. తెలుగు పాటకు తొలిసారి జాతీయ స్థాయిలో అవార్డు తెచ్చిన మహనీయుడు. శ్రీశ్రీ పుట్టిన దినం గురించి, ఫిబ్రవరి 1, 1910 న జన్మించానని ఆయన విశ్వసించినా, పరిశోధకులు కొందరు 1910 ఏప్రిల్ 15న జన్మించారని పేర్కొన్నా, విశాఖపట్నం పురపాలక సంఘం వారు ఖరారు చేసిన తేదీనే 1910 ఏప్రిల్ 30 అని విరసం వారు స్పష్టీకరించారు. శ్రీరంగం సూర్య నారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖపట్నంలో చేసారు. 1925లో ఎస్ ఎస్ ఎల్ సీ వుత్తీర్ణుడు అయినారు. అదే సంవత్సరం వెంకట రమణమ్మను పెళ్ళి చేసుకున్నారు. 1931 లో మద్రాసు విశ్వ విద్యాలయంలో బియ్యే (జంతుశాస్త్రము) పూర్తి చేసారు.

1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్ స్ట్రేటరుగా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లో, మిలిటరీలో, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుండి 1940 వరకు ఆయన రాసిన మహా ప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహా ప్రస్థానం అనే పుస్తకంగా ప్రచురించారు. తెలుగు సాహిత్యపు దశనూ, దిశనూ మార్చిన పుస్తకం అది. 1947లో మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డారు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మరిన్ని గొప్ప రచనలు చేసారు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాసారు. 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నారు. 1956లో సరోజను రెండవ భార్యగా వివాహ మాడారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో, ఆయన ఆరోగ్యం దెబ్బతిని, కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో, శ్రీశ్రీ, వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి, ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన నిర్వహించారు.

శ్రీ శ్రీ ఎన్నో పురస్కారాలు పొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు తదితరాలు. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసారు. 1970లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగానే అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించారు. 1950 లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలు రచించారు.1952 లో ప్రారంభమైన ఆయన సినీ గేయ ప్రస్థానం 1982 వరకు నిరాటంకంగా కొనసాగింది. దాదాపు 50 చిత్రాల వరకు సినీ సాహిత్యాన్ని అందించారు. తెలుగు వారిని ఉర్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను అయన రచించారు. అల్లూరి సీతా రామరాజు సినిమాకు రాసిన "తెలుగు వీర లేవరా.." అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి. రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసారు.

తెలుగులో ఆహుతి డబ్బింగ్ సినిమా మాటలు పాటలు రాశారు. బి.విఠలాచార్యతో పరిచయం కలిగిగాక, అయన కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగా నియమించు కున్నారు. శ్రీ శ్రీ మైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశారు. ఇది ప్రపంచ చలనచిత్ర లోకంలో ఒక రికార్డు! మనసున మనసై (డాక్టర్ చక్రవర్తి) హలో హలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) నా హృదయంలో నిదురించే చెలి (ఆరాధన) తెలుగువీర లేవరా (అల్లూరి సీతారామరాజు) పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు) శ్రీ శ్రీ గీతాలలో కలికి తురాయిలు.

ప్రాసకూ, శ్లేషకు శ్రీశ్రీ పెట్టింది పేరు. అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీశ్రీ మేటి. "వ్యక్తికి బహువచనం శక్తి" అనేది అతను సృజించిన మహత్తర వాక్యమే! తెలుగు సాహిత్యంలో సామాన్యుడి కష్టనష్టాల గురించీ, పేదసాదల జీవితాలని ప్రతిబింబించే కవిత్వాన్ని రాసిన మొదటి కవిగా ఆయన ఆంధ్రులందరికీ చిరస్మరణీయుడు.తెలుగు సాహిత్యంలో ఆయన చేపట్టని ప్రక్రియ లేదు. కదిలేదీ, కదిలించేదీ, పెనునిద్దర వదిలించేదీ, పరిపూర్ణపు బతుకిచ్చేదీ, కావాలోయి నవకవనానికి', అని ఎలుగెత్తి అభ్యుదయ కవిత్వపు నిజలక్షణాలన్నీ నిర్వచించాడు శ్రీ శ్రీ. కవిత్వాన్ని పాత పరిధులని దాటించి, కొత్త పరిధుల్లోకి దూకించాడు.గణబద్ధ ఛందస్సులకి స్వస్తి చెప్పి, అతి ప్రాచీనమయిన మాత్రాబద్ధ ఛందస్సులకి నూతన యవ్వనం ప్రసాదించాడు. అనువదించినా, అనుసరించినా తనవైన శైలీ, గొంతూ ద్వారా శ్రీశ్రీ మహాకవిగా పరిణతి చెందాడు. అందుకు పాశ్చాత్య ఆధునిక రచయితల ప్రభావం ఎంతో దోహదం చేసింది. కమ్యూనిజం, సోషలిజం, సమానత్వం, సమసమాజ నిర్మాణం వంటివి శ్రీశ్రీ గారి ప్రధాన కవితా వస్తువులు. తెలుగే మన జాతీయ భాష కావాలనేది తన అభిమతం అన్నారు. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదని, తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె.బి.యస్.హాల్డేన్ అన్నారని, సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత, అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ, తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదనతో శ్రీ శ్రీ ఏకీభవిస్తున్నా నన్నారు.

# వృద్ధుల పట్ల ఆదరణ ఏదీ?

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పని సరిగా సంభవించే జీవన రేఖలు. 'ఎండుటాకును చూసి పచ్చుటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండు టాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చుటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పచ్చుటాకును చూసి, రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపక మంటూ రాలి పోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంత వరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యము లేదా ముసలి తనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడి వయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ జీవితం కొనసాగితే వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి రాక తప్పదు. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమ దశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉంటున్న జాతి నిర్మాతలే వృద్ధులు. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచం లోని ప్రతి అయిదు మందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా కృషి జరుగుతున్నది. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో– వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు.

ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటు లోకి రావడంతో ఆయుర్ధాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్య సమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప– ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి.

ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకు అయ్యే అవకాశం ఉన్నదని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభ విస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై 'హెల్పేజ్ ఇండియా' వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సొంత కుటుంబ సభ్యుల నుంచే నిరాదరణ ఎదురవు తోందంటూ 56 శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంట గలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. 'తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం'గా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు.

గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధ పడుతున్నారని జాతీయ నమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే– రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొంద గలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# బార్డర్ మూవీ సీక్వెల్‌పై సన్నీ డియోల్ దృష్టి

బాలీవుడ్ నటుడు సన్నీదేవోల్ ప్రస్తుతం సీక్వెల్‌లపై దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. గతేడాది గదర్ 2తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ నటుడు ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ సినిమాకు సీక్వెల్ ప్రకటించాడు. అగ్రనటులు సన్నీదేవోల్, జాకీష్రాఫ్, సునీల్‌శెట్టి, అక్షయ్‌ఖన్నా ప్రధాన పాత్రల్లో వచ్చిన సినిమా బోర్డర్ .. భారత్ పాకిస్థాన్ 1971 యుద్ధ నేపథ్యంలో 1997లో విడుదలైన ఈ చిత్రం ఇండియన్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. జేపీ దత్తా దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి అను మాలిక్, ఆదేశ్ శ్రీవాస్తవ సంగీతం అందించగా.. కేవలం రూ.10 కోట్లతో తెరకెక్కిన ఈ చిత్రం రూ. 65 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా విడుదలై నేటికి 27 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మూవీ సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. దీనితో పాటు స్పెషల్ గ్లింప్స్‌ను కూడా విడుదల చేశారు. 27 ఏళ్ల క్రితం ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు మళ్లీ తిరిగి వస్తోంది. బోర్డర్ 2 సినిమాకు అనురాగ్‌సింగ్ దర్శకత్వం వహించనుండగా.. భూషణ్‌కుమార్, కృష్ణన్‌కుమార్, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఆయుష్మాన్ ఖురానా ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం.




# దుల్కర్ లక్కీ భాస్కర్ టీజర్‌కు మంచి స్పందన




పాన్ ఇండియా స్థాయి ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ టాలెంటెడ్ యాక్టర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'లక్కీ భాస్కర్' మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నుంచి తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. లక్కీ భాస్కర్ సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ ఇదే రోజు రావాల్సి ఉండగా.. 2025కు వాయిదా పడ్డది. ఇక జూనియర్ ఎన్టీఆర్ దేవర కూడా ఇదే తేదీన వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో లక్కీ భాస్కర్ విడుదలపై కొంత డైలమా ఏర్పడింది. సినిమా విడుదలపై క్లారిటీ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌లో కొత్త అప్‌డేట్‌తో జోష్ నింపారు మేకర్స్. జూన్ 17న లక్కీ భాస్కర్ ఫస్ట్ సింగిల్‌ను లాంఛ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అతడొక సాధారణ వ్యక్తి. సాధారణ భారతీయ మధ్యతరగతి వ్యక్తి.. నమ్మదగిన వ్యక్తి.. ఒక సాధారణ బ్యాంక్ ఉద్యోగి ఖాతాలో ఇంత డబ్బా.. అంటూ సాగే డైలాగ్స్ తో సాగుతున్న టీజర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మధ్యతరగతి బ్యాంక్ ఉద్యోగి ఖాతాలోకి అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో మీనాక్షి చౌదరి సుమతి పాత్రలో కనిపించనుంది. లక్కీ భాస్కర్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ ప్రపంచం చాలా సస్పెన్స్ ఎలిమెంట్స్ తో ఉండబోతున్నట్టు టీజర్‌తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తుండగా .. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నా

# చిరు విశ్వంభరలో బాలీవుడ్ స్టార్ కునాల్ కపూర్

అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధానపాత్రలో వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'విశ్వంభర' తాజాగా మరో కొత్త సమాచారంతో అభిమానుల్లో జోష్ పెంచింది. ఇందులో ఓ బాలీవుడ్ నటుడు పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు తెలిపింది. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ 'విశ్వంభర' టీమ్‌లో జాయిన్ అయినట్లు తెలుపుతూ దర్శకుడు పోస్ట్ పెట్టారు. ఇందులో కునాల్ విలన్‌గా కనిపించనున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ హీరోపై పోస్ట్ పెట్టిన నిర్మాణ సంస్థ.. ఆయన ఏ పాత్రలో కనిపించనున్నారనే విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచింది. ఇందులో కునాల్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని.. ఆయన విలన్ అని తెలిసే ట్విస్ట్ సినిమాకే హైలైట్ అని టాక్. ఇప్పటికే ఈ బీటౌన్ హీరోపై కొన్ని కీలకమైన సన్నివేశాలను కూడా చిత్రీకరించినట్లు సమాచారం. ప్రస్తుతం 'విశ్వంభర' షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో కునాల్ కూడా పాల్గొంటున్నారు. జులై చివరి నాటికి చిత్రీకరణ పూర్తి చేయాలనే లక్ష్యంతో శరవేగంగా షూట్ చేస్తున్నారు. ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్‌పై చిత్రబృందం ప్రత్యేక దృష్టి పెట్టనుంది. రూ.200కోట్లతో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' రూపొందుతోంది. ఇప్పటి వరకు చూడని పాత్రలో చిరు కనిపించనున్నారు. భారీ స్థాయిలో యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండనున్నాయి. ఇక ఈ చిత్రంలో ఐదుగురు హీరోయిన్లు ఉండనున్నట్లు ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌లో స్టార్ హీరోయిన్స్ త్రిష, ఆషికా అధికారికంగా జాయిన్ అయ్యారు. సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి పేర్లను త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మళ్లీ షూటింగ్‌లకు రెడీ అవుతున్న బాలయ్య

ఎన్నికల హడావుడి ముగియడంతో మళ్లీ సినిమాలపై దృష్టి సారించేందుకు నందమూరి బాలకృష్ణ సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇప్పటికే కొంత భాగం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ నెలాఖరు నుంచి పునఃప్రారంభం కానుందని సమాచారం. హైదరాబాద్‌లో సిద్ధం చేసిన ప్రత్యేక సెట్‌లో ఈ కొత్త షెడ్యూల్ మొదలు కానుందని తెలిసింది. దీనిలో భాగంగా బాలయ్యపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనిపించనున్నారు. ఇందులో ఆయనకు జోడీగా శ్రద్ధా శ్రీనాథ్ నటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఊర్వశీ రౌతేలా, చాందినీ చౌదరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

